# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 309 | సోమవారం 1 జులై 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




# వారికి ఛాన్స్ లేనట్లే!


- మంత్రివర్గంతో పాటుగా టీపీసీసీకి కొత్త అధ్యక్షుడి నియామకం పైన ఏఐసీసీ ఫోకస్
- అయిదు రోజుల ఢిల్లీ పర్యటన లో భాగంగా పార్టీ అగ్రనాయకత్వంతో రేవంత్ సుదీర్ఘంగా చర్చలు
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు మంత్రి పదవులు ఆశలు
- ఎవరికి మంత్రి దక్కేదీ సంకేతాలు ముందే అందించిన రేవంత్

హైదరాబాద్

తెలంగాణలో త్వరలో మంత్రివర్గ విస్తరణ జరగనుంది. ఈ మేరకు కసరత్తు మొదలైంది. మంత్రివర్గంతో పాటుగా టీపీసీసీకి కొత్త అధ్యక్షుడి నియామకం పైన ఏఐసీసీ ఫోకస్ చేసింది. అయిదు రోజుల ఢిల్లీ పర్యటన లో భాగంగా పార్టీ అగ్రనాయకత్వంతో రేవంత్ సుదీర్ఘంగా చర్చలు జరిపారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి పదవుల - మిగతా3లో

# డీఎస్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారు

- విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన గొప్ప వ్యక్తి ధర్మపురి శ్రీనివాస్
- పీసీసీ అధ్యక్షుడుగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డీఎస్ ఎంతో కృషి చేశారు
- 2009లోనూ డీఎస్ సారథ్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది
- కుటుంబ సభ్యులతో చర్చించి డీఎస్ జ్ఞాపకార్థం ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటాం
- డీఎస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
- డి.శ్రీనివాస్‌కు నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన గొప్ప వ్యక్తి ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్ ) అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ పీసీసీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ భౌతికయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడుగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డీఎస్ ఎంతో కృషి చేశారు. 2009లోనూ డీఎస్ సారథ్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. పదవులపై తనకు ఎప్పుడూ ఆశ లేదని డీఎస్ అనేవారు. డీఎస్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలబడుతుందని చెప్పారు. కుటుంబ సభ్యులతో చర్చించి డీఎస్ జ్ఞాపకార్థం ఏం - మిగతా3లో



# రాష్ట్రంలో పూర్తిస్థాయిలో డిజిటల్ పాఠాలు

- ఇకపై అందులోనే డిజిటల్ పాఠాలు
- విద్యార్థులకు పూర్తి స్థాయి డిజిటల్ పాఠాలు అందించేందుకు టి-సాట్ నెట్వర్క్ ప్రణాళిక సిద్ధం
- ప్రాథమిక విద్యకు సంబందించి తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ మరియు సోషల్ స్టడీస్ పాఠ్యాంశాల ప్రసారాలుంటాయి
- పాఠశాలల్లో ప్రత్యక్షంగా పాఠాలు వినలేని విద్యార్థులు ఆన్ లైన్ పాఠాలు వినేందుకు చక్కటి అవకాశం


# వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

- ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్!
- రాగల మూడురోజులు పాటు వర్షాలు కొనసాగే అవకాశం
- పలుచోట్ల బలమైన భారీ వర్షాలు కురిసే అవకాశాలు
- ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ

హైదరాబాద్

తెలంగాణలో రాగల మూడురోజులు పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల బలమైన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. మరికొన్ని చోట్ల ఉపరితల గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఆవర్తనం ప్రభావంతో ఉత్తర ఒడిశా తీరానికి దగ్గరలో వాయువ్య బంగాళాఖాతంలో - మిగతా3లో





## నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు

- అస్త్రశస్త్రాలతో సిద్ధమౌతున్న అధికార, విపక్షాలు
- ఎన్డీయే సర్కార్‌కి తలనొప్పిగా
- సభలో బలమైన ప్రతిపక్షం ఉండటం..
- నీట్ పేపర్ లీకేజీ అగ్నిపథ్ పథకంలో మార్పులు, నిరుద్యోగం తదితర అంశాలపై సభలో చర్చ జరపాలని విపక్షాలు పట్టు

# కాంగ్రెస్ దుర్మార్గాలకు పాల్పడుతోంది

- రాష్ట్రంలో బీఆర్ఎస్ చేసిన పనులనే కాంగ్రెస్ చేస్తోంది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్..
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు వస్తున్నాయి
- బీజేపీ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడం లేదు



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ చేసిన పనులనే కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. ఆదివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ దుర్మార్గాలకు పాల్పడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు వస్తున్నాయని.. బీజేపీ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడం లేదని కేంద్ర మంత్రి ఆరోపించారు. తాము కూడా అలాగే వ్యవహరిస్తే.. తెలంగాణ అభివృద్ధి జరగదని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీలకు తాము నిధులు ఇవ్వకపోతే - మిగతా3లో

# నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు

ఢిల్లీ: కొన్ని రోజుల పార్లమెంటు సమావేశాలు సోమవారం(జులై 1) తిరిగి ప్రారంభమవుతున్నాయి. సభలో బలమైన ప్రతిపక్షం ఉండటం.. ఎన్డీయే సర్కార్‌కి తలనొప్పిగా మారింది. నీట్ పేపర్ లీకేజీ అగ్నిపథ్ పథకంలో మార్పులు, నిరుద్యోగం తదితర అంశాలపై సభలో చర్చ జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి.




సభ ప్రారంభం కాగానే తొలుత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బీజేపీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ చర్చను ప్రారంభిస్తారు.ఆ తర్వాత మరోసభ్యుడు బన్సూరి స్వరాజ్ తీర్మానాన్ని బలపరుస్తారు. రాజ్యసభలో ఇదే అంశంపై చర్చకు 21 గంటలు కేటాయించారు. లోక్‌సభలో చర్చకు 16 గంటల సమయం కేటాయించగా, మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగిస్తారు.

ఇదిలా ఉండగా నీట్ పేపర్ లీకేజీలపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. నిర్వహించిన పరీక్షకు దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలు జూన్ 4న ప్రకటించారు. అయితే ఈ పరీక్షల్లో 60కిపైగా అభ్యర్థులకు ఫస్ట్ ర్యాంక్ రావడంతో పేపర్ లీకేజ్ జరిగిందని అనుమానాలు వెలువడ్డాయి. బిహార్, జార?ండ్ రాష్ట్రాల్లో పేపర్ లీకేజ్ జరిగినట్లు నిర్ధారణ అయింది. నీట్ అంశంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా సభలో చర్చ జరగాల్సి ఉంది. నీట్‌పై చర్చకు ప్రతిపక్షాలు పిలుపునివ్వడంతో రాజ్యసభలో కూడా పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే తోటి సభ్యులతో కలిసి వెల్ ఆఫ్ హౌస్‌లో నిరసన తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ ఫూలో దేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ స్పృహతప్పి పడిపోయారు. ఆమెను రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు.

# కొంప ముంచిన గూగుల్ మ్యాప్స్

**కాసరగోడ్:** గూగుల్ మ్యాప్స్‌ని నమ్ముకుని ముందుకెళ్తే ఇక అంతే అనేలా మారుతున్నాయి పరిస్థితులు. మ్యాప్ లొకేషన్ రోడ్డుని కాకుండా గోతులు, నదుల్లోకి చూపించడమే ఇప్పుడు అతి పెద్ద సమస్యగా మారింది. తాజాగా కేరళలో ఇలాంటి మరో ఘటన జరిగింది. కాసర్‌గోడ్ జిల్లాలో గూగుల్ మ్యాప్స్‌ని నమ్ముకున్న ఇద్దరు యువకులు కారుతోసహా నేరుగా వాగులోకి దూసుకెళ్లారు. అయితే వారి వాహనం నదిలోకి వెళ్లకుండా చెట్టు అడ్డుపడటంతో సురక్షితంగా బయటపడ్డారు. బాధితులలో ఒకరైన అబ్దుల్ రషీద్.. గూగుల్ మ్యాప్ తప్పుగా చూపడంతోనే తాను కారుని నదిలోకి తీసికెళ్లినట్లు చెప్పాడు. తమకిది పునర్జన్మే అని భావోద్వేగానికి లోనయ్యాడు.



**మే నెలలో..**

ఇలాంటి ఘటనే మే నెలలోనూ జరిగింది. హైదరాబాద్‌కు చెందిన నలుగురు ఎస్‌యూవీ (ఫోర్డ్ ఎండీవర్)లో కేరళ టూర్ వెళ్లారు. ఇడుక్కి నుంచి అలప్పుజకు బయలుదేరారు. మార్గం తెలియకపోవడంతో గూగుల్ మ్యాప్స్ ఆధారంగా వాహనం నడుపుతున్నారు. రాత్రివేళ కావడం, వర్షం పడుతుండటంతో దారి కనిపించడం కష్టంగా ఉంది. కురప్పంతర ప్రాంతానికి చేరుకోగానే గూగుల్ మ్యాప్స్ రోడ్డు వైపు కాకుండా కాలువ వైపు వెళ్లాలని సూచించింది. వర్షం పడుతుండడంతో రోడ్డుపై నీరు నిలిచి ఉండవచ్చని భావించి కారు నడుపుతున్న వ్యక్తి మ్యాప్స్‌లో సూచించిన వైపు పోనిచ్చాడు. దాంతో కారు కాలువలోకి వెళ్లిపోయింది. అక్కడ లోతుగా ఉండడంతో కారు అద్దాల నుంచి బయటకొచ్చిన వారిని, స్థానికులు గమనించి కాపాడారు. కారు నీటిలో 150మీటర్లు మేర కొట్టుకుపోయింది. పోలీసులు, స్థానికులు కలిసి కారును బయటకు తీశారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటంపై సామాన్య పౌరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్తర కర్ణాటక అభివృద్ధికి రాష్ట్ర విభజన అనివార్యం

### మరో వివాదానికి తెరలేపిన చంద్రశేఖర స్వామిజీ




**బెంగళూరు:** విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి చంద్రశేఖరస్వామిజీ రెండు రోజుల వ్యవధిలో మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కెంపేగౌడ జయంతిలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య సభలో ఉండగానే సీఎం పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మరింతమంది డీసీఎం పదవులకు అవకాశం కల్పించాలనే డిమాండ్ సాగుతున్న తరుణంలో స్వామిజీ వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ వివాదంపై శనివారం ఓ మీడియాతో మాట్లాడిన సందర్భంలోనే చంద్రశేఖర్‌స్వామిజీ ఉత్తర కర్ణాటక అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర విభజన జరగాల్సిందే అన్నారు. కర్ణాటకను ఉత్తర కర్ణాటక, దక్షిణ కర్ణాటకగా విభజన చేయాలని కోరారు. అప్పుడే వెనుకబడిన ఉత్తర కర్ణాటకలో అభివృద్ధి పనులు సాధ్యమవుతాయని అన్నారు. ఉత్తర కర్ణాటకను ప్రత్యేక రాష్ట్రం చేయాలని పలుమార్లు డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఉమేశ్‌కత్తి వ్యాఖ్యలను గుర్తు చేశారు. రాష్ట్రాన్ని విభజించాలని డిమాండ్ చేసే స్వామిజీ బెంగళూరు విషయంలో మాత్రం ఆచితూచి వ్యవహరించారు. బెంగళూరు నగరాన్ని విభజన చేయరాదని అన్నారు. కెంపేగౌడ అంటే బెంగళూరు అని, ఓ మంచి నగరం కావాలనే కెంపేగౌడ ఆశయాన్ని పాడుచేయరాదని పేర్కొన్నారు. పాలన, లేదా ఇతర కారణాలు చూపి బెంగళూరు విభజన సరికాదన్నారు. ఇదే సందర్భంలోనే ముఖ్యమంత్రి పదవిని సిద్దరామయ్య వదులుకుని డీకే శివకుమార్‌కు అప్పగించాలన్న ఆయన ప్రతిపాదనను సమర్థించుకున్నారు. తాను డీకే శివకుమార్ కష్టం చూశానని, రాష్ట్రంలో 135 మంది ఎమ్మెల్యేల విజయం వెనుక ఆయన కష్టం ఉందని తెలిపారు. పార్టీ కోసం ఎవరు కష్టపడ్డారో వారికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం సముచితం అన్నారు. డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలనేది తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## నీట్ వివాదంపై చర్చకు సిద్ధం : షాజియా ఇల్మీ




నీట్ పరీక్ష అంశంపై బీజేపీ నేత షాజియా ఇల్మీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరుగుతున్నదని, ఈ వివాదంపై రాజకీయ స్టంట్‌లు, పరస్పర విమర్శలు మాని చిత్తశుద్ధితో చర్చించాల్సిన అవసరం ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఇది తీవ్రమైన అంశమని, నీట్ వివాదంతో లక్షలాది విద్యార్థులు, వారి తల్లితండ్రులు కలత చెందుతున్నారని చెప్పారు. ఈ అంశంపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత తీసుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై చర్చించేందుకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వ బాధ్యులెవరూ వెనక్కిమళ్లడం లేదని పేర్కొన్నారు. నీట్ రగడపై చర్చించేందుకు తాము సిద్ధమని, సంప్రదింపుల ద్వారా ఈ అంశాన్ని చక్కదిద్దేందుకు తాము ముందుకొస్తామని ఆమె తెలిపారు. కాగా, నీట్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ స్పందించారు. నీట్ అంశం పై తాము మౌనం దాల్చలేదని, చర్యలు తీసుకుంటున్నామని, నిందితులను అరెస్ట్ చేస్తున్నామని చెప్పారు. పట్నాలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ మాదిరిగా తాము మాటలకే పరిమతం కాదని పేర్కొన్నారు. తాము మాటలకు పరిమితం కాకుండా కార్యాచరణ చేపడతామని చెప్పారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన 50 ఏండ్ల తర్వాత కూడా కాంగ్రెస్ తన తప్పిదానికి క్షమాపణలు చెప్పడం లేదని దుయ్యబట్టారు.ఇక అంతకుముందు నీట్ వివాదంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ స్పందించారు. నీట్ రగడపై పార్లమెంట్ వేదికగా తాము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. ఈ ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ఏం చేస్తుందనే విషయంపై తమ డిమాండ్లను లోక్‌సభ, రాజ్యసభ ముందుంచుతామని చెప్పారు.

# ఇకపై ఆన్‌లైన్‌లో నీట్ పరీక్ష.. కేంద్ర ప్రభుత్వ యోచన!




నీట్-యూజీ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కొత్త ఆలోచన చేస్తున్నది. నీట్ పరీక్షను పెన్, పేపర్ పద్ధతిలో ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహణ కుగల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. కేంద్రం ఆన్‌లైన్ నీట్ నిర్వహణ కోసం చేస్తున్న యోచన గురించి ఓ జాతీయ మీడియా సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం నీట్ పరీక్ష పెన్, పేపర్ విధానంలో జరుగుతున్నది. ఈ విధానంలో అభ్యర్థులు ఓఎమ్మార్ షీట్‌లో తమ సమాధానాలను మార్క్ చేయాల్సి ఉంటుంది. అయితే నీట్‌లో అక్రమాలను అరికట్టేందుకు ఇకపై ఆన్‌లైన్ విధానమే సరైనదని కేంద్రం యోచిస్తోందని, దీనిపై చర్చించేందుకు కేంద్రం గత వారం కనీసం మూడు ఉన్నతస్థాయి సమావేశాలను ఏర్పాటు చేసిందని ఆ మీడియా కథనం పేర్కొంది.

## మహిళలపై దాడులు ఆమోదయోగ్యం కాదు

### వీధి తీర్పు వీడియోపై అధిర్ రంజన్ ఫైర్



పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బెహర్‌లో ఓ మైనారిటీ మహిళపై దాడి ఘటనను కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి ఖండించారు. ఏ వర్గానికి, కులానికి చెందిన మహిళలపైనా దాడులు ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడ్డాయని, రాష్ట్రంలో పాలక పార్టీ అధిక సీట్లు గెలుపొందింది..అయినా ప్రభుత్వం ఎందుకు రాష్ట్రంలో హింసకు తావిస్తోందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల అనంతరం ఏ రాష్ట్రంలోనూ చూడనన్ని ఇలాంటి అరాచక ఘటనలు ఇక్కడే ఎందుకు జరుగుతున్నాయని నిలదీశారు. మహిళలపై దాష్టీకం ప్రదర్శించే హక్కు ఏ ఒక్కరికీ లేదని ఆయన పేర్కొన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్ ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో జనం చుట్టూ గుమిగూడి చూస్తుండగా మహిళను ఒక వ్యక్తి దారుణంగా కొట్టాడు. మరో వ్యక్తిపై కూడా అక్కడున్న వారు దాడి చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో 'వీధి తీర్పు'పై విమర్శలు వెల్లువెత్తాయి. దెబ్బలు తాళలేక మహిళ బాధతో అరుస్తున్నా ఆ వ్యక్తి కొట్టడం ఆపలేదు. కింద కూర్చొన్న వ్యక్తిని కూడా అతడు కొట్టాడు. గుంపులోని వారంతా కళ్లప్పగించి దాడిని చూశారు. జనం దాడిని ఆపడానికి ప్రయత్నించకపోగా కొట్టిన వ్యక్తికి అండగా నిలిచారు. మరో వ్యక్తి కూడా ఆ మహిళ జట్టుపట్టుకుని కాళ్లతో తన్నాడు. అయితే ఆ మహిళతో పాటు వ్యక్తిని బహిరంగంగా ఎందుకు కొట్టారో అన్నది తెలియరాలేదు.

## జనం చూస్తుండగా మహిళను దారుణంగా కొట్టిన వ్యక్తి



**కోల్‌కతా:** జనం చుట్టూ గుమిగూడి చూస్తుండగా మహిళను ఒక వ్యక్తి దారుణంగా కొట్టాడు. మరో వ్యక్తిపై కూడా అక్కడున్న వారు దాడి చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో 'వీధి తీర్పు'పై విమర్శలు వెల్లువెత్తాయి. పశ్చిమ బెంగాల్ ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని చోప్రాలో ఈ సంఘటన జరిగింది. కొంతమంది జనం గుంపుగా చూట్టూ చేరారు. ఒక వ్యక్తి కర్రల కట్టతో మహిళను పదేపదే కొట్టాడు. దీంతో బాధతో ఆమె అరిచింది. అయినప్పటికీ ఆ వ్యక్తి కొట్టడం ఆపలేదు. కింద కూర్చొన్న వ్యక్తిని కూడా అతడు కొట్టాడు. గుంపులోని వారంతా కళ్లప్పగించి దీనిని చూశారు. దాడిని ఆపడానికి ప్రయత్నించకపోగా కొట్టిన వ్యక్తికి అండగా నిలిచారు. మరో వ్యక్తి కూడా ఆ మహిళ జట్టుపట్టుకుని కాళ్లతో తన్నాడు. అయితే ఆ మహిళ, ఒక వ్యక్తిని బహిరంగంగా ఎందుకు కొట్టారో అన్నది తెలియలేదు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వంపై బీజేపీ, సీపీఎం మండిపడ్డాయి. ' పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ పాలనకు సంబంధించిన వికృత రూపం ఇది. ఒక మహిళను నిర్దాక్షిణ్యంగా కొట్టారు. వీడియోలోని వ్యక్తి జేసీబీగా పాపురల్ అయిన తాజెముల్. 'ఇన్సాఫ్' ద్వారా సత్వర న్యాయం అందించడంలో ప్రసిద్ధి. చోప్రా ఎమ్మెల్యే హమీదుర్ రెహమాన్‌కు సన్నిహితుడు' అని బీజేపీ ఐటీ సెల్ ఇన్‌చార్జ్ అమిత్ మాల్వియా ఎక్స్‌లో ఆరోపించారు. మరోవైపు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ మహ్మద్ సలీం కూడా ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజాకోర్టు కంటే ఇది దారుణంగా ఉందని విమర్శించారు. అయితే ఈ సంఘటనపై టీఎంసీ ఇంకా స్పందించలేదు. కాగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ఉపేంద్ర ద్వివేది

**ఢిల్లీ:** భారత ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 మేలో జనరల్ మనోజ్ పాండే ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టగా.. ఆయన ఇటీవలే రిటైర్ అయ్యారు. ద్వివేది ఇదివరకు ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా పని చేశారు. పరమ విశిష్ట అతి విశిష్ట సేవా పతకాలు, 3 జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్‌ఛార్జ్ కమెండేషన్ కార్డులు ఆయన్ని వరించాయి. ద్వివేది మధ్యప్రదేశ్ నివాసి. ఆయన రేవాలో సైనిక్ స్కూల్‌లో చదువుకున్నారు. 1981 జనవరిలో నేషనల్ ఢిఫెన్స్ అకాడమీలో చేరారు. 1984 డిసెంబర్‌లో జమ్ముకశ్మీర్ రైఫిల్స్18వ బెటాలియన్‌లో నియమితులయ్యారు. తరువాత కశ్మీర్ లోయలో కమాండర్‌గా విధులు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా, ఇండియన్ మిలిటరీ అకాడమీ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో రాణించారు. ఫిజికల్ ట్రైనింగ్ కోర్సులో బంగారు పతకాన్ని అందుకున్నారు. కశ్మీర్ లోయలో, రాజస్థాన్ ఎడారులలో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలలో ెటాలియన్‌కు నాయకత్వం వహించారు. ఈశాన్య ప్రాంతంలో కమాండ్ నియామకాలను చేపట్టారు. జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను తగ్గించడానికి వ్యూహాలు రచించారు. భారత సైన్యాన్ని అత్యాధునిక ఆయుధాలతో ఆధునికీకరించేందుకు కృషి చేశారు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన సునీతా ద్వివేదిని ఆయన వివాహం చేసుకున్నారు. సునీతా ద్వివేది భోపాల్‌లోని దివ్యాంగ చిన్నారుల కోసం ఆరుషి అనే సంస్థను స్థాపించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



**మనోజ్ పాండే...**

పదవీ విరమణ చేసిన ఆర్మీ చీఫ్ జనరల్ పాండే, కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుండి ఆర్మీ చీఫ్ అయిన మొదటి అధికారి. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. జనరల్ పాండే 1982 డిసెంబర్‌లో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్‌లో నియమితుడయ్యాడు. జమ్ముకశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంట పల్లన్‌వాలా సెక్టార్‌లో ఆపరేషన్ పరాక్రమ్ సమయంలో ఆయన ఇంజనీర్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించారు.

# కాంగ్రెస్ దుర్మార్గాలకు పాల్పడుతోంది

-మొదటిపేజీ తరువాయి

ఏం చేస్తారని ప్రశ్నించారు బండి సంజయ్. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వకుండా అవమానిస్తారా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. కేసీఆర్ మీద తిరగబడినట్లే కాంగ్రెస్ ప్రభుత్వంపైనా తిరుగుబాటు చేస్తారని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అందరికీ సమానంగా నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. సింగరేణి విషయంలో బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ నడుస్తోందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణలో బీజేపీ, జనసేన పొత్తుపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదనపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. జనసేనతో బీజేపీ పొత్తుపై కిషన్ రెడ్డి, జేపీ నడ్డా ఆలోచిస్తారని చెప్పారు. బీజేపీతో జనసేన పొత్తు తన పరిధిలో లేదని.. దానిపై తానేమీ మాట్లాడనని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, బీజేపీ కూటమిగా ఉన్న విషయం తెలిసిందే. అదే పొత్తు తెలంగాణలోనూ కొనసాగించాలని జనసేనాని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అయితే, దీనిపై బీజేపీలో మాత్రం భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మరి రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

**కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ విద్యా వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేశాయి**

కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిరాలను ఛిన్నాభిన్నం చేశాయని కేంద్ర హోంశాఖ



సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సంస్కృతీ, సంప్రదాయాలకు శిశుమందిర్ పాఠశాలలు నిలయాలని కేంద్ర మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. భవిష్యత్ తరాలకు మంచి మార్గంలో బోధన అందించేందుకు ఈ పాఠశాలలు ఎంతో దోహదపడతాయని సంజయ్ చెప్పారు. శిశుమందిర్ విద్యార్థిగా క్రమశిక్షణతో న్యాయం, ధర్మం కోసం పోరాడితే గత ప్రభుత్వాలు తనపై 109కేసులు పెట్టాయని కేంద్ర మంత్రి ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ "ఈ భూమి బిడ్డలం.. హిందూవులం అందరం.. బ్రతుకు బంగారు లోకం" అనే పాట పాడి విద్యార్థులను అలరించారు.

**కొండగట్టులో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందన**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిన్న తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించడం తెలిసిందే. ఈ సందర్భంగా పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యాయి. తెలంగాణలోనూ జనసేన క్రియాశీలకంగా ఉంటుందని, తెలంగాణలోనూ తాము బీజేపీతో కలిసి కొనసాగుతామని పవన్ చెప్పారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. "పవన్ కల్యాణ్ జనసేన పార్టీ అధ్యక్షుడిగా తన ఆలోచనను ప్రకటించారు. ఆయన ఆలోచన మంచిదే కావొచ్చు. మా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గారు, మా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారు. జనసేన వాళ్లే ముందుగా ప్రతిపాదన తీసుకువచ్చారు కాబట్టి... దానిపై మా రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు, పార్టీలో అందరూ కూర్చుని చర్చిస్తాం. ప్రజల అభిప్రాయం, కార్యకర్తల అభిప్రాయం, నాయకుల అభిప్రాయం సేకరించి అందుకు అనుగుణంగా వ్యవహరిస్తాం. అంతేతప్ప, ఎవరికి వారుగా పొత్తుపై నిర్ణయం తీసుకోలేం... మాది అలాంటి పార్టీ కాదు. జనసేన పార్టీ ప్రతిపాదను బీజేపీ నాయకత్వం చూసుకుంటుంది" అని బండి సంజయ్ వివరించారు. తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జనసేన పొత్తు పెట్టుకుని పోటీ చేసిన సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేన 8 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయగా, డిపాజిట్లు గల్లంతయ్యాయి.ం

# రాష్ట్రంలో పూర్తిస్థాయిలో డిజిటల్ పాఠాలు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్తి స్థాయి డిజిటల్ పాఠాలు అందించేందుకు టి-సాట్ నెట్వర్క్ ప్రణాళిక సిద్దం చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థులకు పూర్తి స్థాయి పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు షెడ్యూల్ ఖరారైంది. విద్యా శాఖ క్యాలండర్‌ను అనుసరించి టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రసారాలకు సంబందించి ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. గత పదిహేను రోజులుగా బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు ప్రసారం చేసిన టి-సాట్ 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి 223 పాఠశాలల పని రోజుల్లో 749 గంటల కంటెంట్ ను 1,498 పాఠ్యాంశ భాగాలుగా విద్యా ఛానల్ లో ప్రసారం చేస్తున్నట్లు సీఈవో వివరించారు.

ప్రాథమిక విద్యకు సంబందించి తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ మరియు సోషల్ స్టడీస్ పాఠ్యాంశాల ప్రసారాలుంటాయని వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పాఠశాలలు పని రోజుల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు టి-సాట్ విద్య ఛానల్ లో విద్యార్థులకు అనుగుణంగా పాఠ్యాంశ ప్రసారాలుంటాయని, పాఠశాలల్లో ప్రత్యక్షంగా పాఠాలు వినలేని విద్యార్థులు ఆన్ లైన్ పాఠాలు వినేందుకు చక్కటి అవకాశం కల్పించామని సీఈవో గుర్తుచేశారు. పాఠ్యాంశాలు తెలుగు, ఇంగ్లీష్ తో



పాటు ఉర్దూ భాషలోనూ అందుబాటులో ఉన్నాయని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సుమారు 29,478 ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 58,98,685 మంది విద్యార్థులు ఈ డిజిటల్ పాఠాలను సద్వినియోగం చేసుకోవాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు. పాఠ్యాంశాల కంటెంట్ టి-సాట్ శాటి లైట్ ఛానల్ విద్యతో పాటు టి-సాట్ యాప్, యూట్యూబ్ లోనూ అందుబాటులో ఉంటాయన్నారు.

## కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రుల విమర్శలు..

# ఈ అంశాలపై ఫోకస్

తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ పై కేంద్ర మంత్రులు విమర్శలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై ఒకరు, నిధుల కేటాయింపులపై మరొకరు సీఎం రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేశారు. కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తెలంగాణలో అధికారమే లక్ష్యంగా దృష్టి సారించారు. అందుకు తగ్గ కార్యాచరణను రూపొందిస్తూ ముందుకు సాగుతున్నారు. 2029లో తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి వచ్చి తీరతామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై విరుచుకుపడ్డారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కేసీఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తూ.. ఫిరాయింపుల్ని ప్రోత్సహిస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ మోసపూరిత పార్టీలేనని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే పరిస్థితి లేదన్నారు కిషన్ రెడ్డి. సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ఇతరపార్టీల గుర్తులపై గెలిచిన ఎమ్మెల్యేలను వారి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారన్నారు. గతంలో ప్రజాస్వామ్యాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలా అపహాస్యం చేశారో అదే తీరును కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అవలంభిస్తున్నారన్నారు. ఇక ఇదే క్రమంలో కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ తీరును తప్పుబట్టారు. తెలంగాణలో అసెంబ్లీకి ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు మంజూరు చేయడం లేదని సీఎం రేవంత్ సర్కార్?పై ఫైర్ అయ్యారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు మాత్రమే నిధులు సమకూర్చడం సబబుకాదన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందని ఆరోపించారు. బీజేపీ కూడా ఇదే విధంగా బీజేపీ పాలిత ప్రాంతాలకు మాత్రమే నిధుల ఇస్తామంటే అందుకు కాంగ్రెస్ పార్టీ ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. ఎన్నికల వరకు రాజకీయాలని తమ నాయకుడు ప్రధాని మోదీ చెప్పిన మాటలను మరోసారి గుర్తు చేశారు. గెలిచిన తరువాత అందరినీ సమానంగా చూడాలన్నారు. ఇలాంటి సాంప్రదాయం సరైనది కాదని పద్దతి మార్చుకోవాలని సూచన చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్?పై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో జనసేనతో కలిసి నడిచే విషయం కేంద్ర పెద్దలు, బీజేపీ అధిష్టానం చూసుకుంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు కలిసి తీసుకునే నిర్ణయం ప్రకారం తాము నడుచుకుంటామని స్పష్టం చేశారు.

# వారికి ఛాన్స్ లేనట్లే!

-మొదటిపేజీ తరువాయి

విషయంపైన రేవంత్ స్పష్టత ఇచ్చారు. ఎవరికి దక్కేదీ సంకేతాలు అందించారు. ఛాన్స్ దక్కేదెవరికి రేవంత్ మంత్రివర్గంలో ఆరు బెర్తులు ఖాళీ ఉన్నాయి. ఈ స్థానాల కోసం కాంగ్రెస్ నుంచి పలువురు రేసులో ఉన్నారు. నిజామాబాద్, అదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ నుంచి ఈ సారి ప్రాధాన్యత ఉంటుందని భావిస్తున్నారు. పలువురు సీనియర్లు ఢిల్లీలో తమ పదవుల కోసం లాబీయింగ్ చేస్తున్నారు. ఈ సమయంలోనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో పలువురు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తారన్న ప్రచారంపై క్లారిటీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరే వారికి మంత్రి పదవులు ఇవ్వబోమన్నారు. రేవంత్ స్పష్టత కాంగ్రెస్ బీ-ఫామ్‌పై పోటీ చేసి గెలిచిన వారికి మాత్రమే కేబినెట్‌లో చోటు దక్కుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూలై ఫస్ట్ వీక్‌లో కొత్త పీసీసీ చీఫ్‌తో పాటు కేబినెట్ విస్తరణ ఉండబోతుందని సమాచారం. మంత్రి పదవుల విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం పలువురు నేతలకు షాకిచ్చినట్లయింది. బీఆర్ఎస్ బీ-ఫామ్‌పై గెలిచిన దానం నాగేందర్, కడియం శ్రీహరితో పాటు ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డిలకు మంత్రి పదవులు దక్కనున్నాయని ప్రచారం జరిగింది.

**తుది కసరత్తు**

కాగా, దీనిపై పార్టీలో పలువురు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ తాజా నిర్ణయంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల ఆశలు ఆవిరయ్యాయి. కాంగ్రెస్ బీ ఫారం నుంచి పోటీ చేసిన వారికే మంత్రి పదవులు ఉంటాయని రేవంత్ తేల్చి చెప్పారు. ఇదే సమయంలో మండలి నుంచి ఎవరికి అవకాశం దక్కుతుందనే చర్చ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్ పైన రేవంత్ ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. టీపీసీసీ పదవితో పాటుగా మంత్రి పదవులు ఎవరికి దక్కుతాయనేది మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## పెండింగ్ బిల్లులపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

**గవర్నర్ రాధాకృష్ణన్‌కు సర్పంచ్‌ల సంఘం వినతిపత్రం**



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై నిర్లక్ష్యం చేస్తున్నదని తెలంగాణ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వీ యాదయ్యగౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు ఎక్కువగా ఉన్నారని కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని చూస్తే ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సర్పంచుల పదవీకాలం ఆరు నెలల దాటినా గ్రామ పంచాయతీలకు చిల్లిగవ్వ ఇవ్వకపోవడం దారుణమన్నారు. పంచాయతీ వర్కర్లు జీతాలు అందక వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని చెప్పారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తున్న నేపథ్యంతో తెలంగాణ తెలంగాణ గవర్నర్‌ను కలవనున్న సర్పంచ్‌ల సంఘం నేతలు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గ్రామాలకు నిధులు మంజూరు చేయడం లేదని గవర్నర్ దృష్టికి తీసుకొచ్చారు. 6 నెలల నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లుల చెల్లింపు.. కేంద్రం నుండి రావాల్సిన బిల్లుపై జాప్యం చేస్తున్నదని వెల్లడించారు.

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడం



-మొదటిపేజీ తరువాయి

అల్పపీడనం ఏర్పడిందని వాతావరణశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిందని పేర్కొంది. రాబోయే రెండురోజుల్లో వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం వరకు మలుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్‌లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. పలుచోట్ల బలమైన ఉపరితల గాలులు వీస్తాయని పేర్కొంది. జూలై 2 వరకు ఆదిలాబాద్, ఆసిఫ్రాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కొత్తగూడెం, హన్మకొండ, ములుగు, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా కొత్తగూడెం జిల్లా ములకలపల్లిలో అత్యధికంగా 87 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

## డీఎస్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారు



-మొదటిపేజీ తరువాయి

చేయాలో నిర్ణయం తీసుకుంటాం. డీఎస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ (75) కన్నుమూశారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం గుండెపోటుతో జూబ్లీహిల్స్‌లోని స్వగృహంలో తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే.

**డి.శ్రీనివాస్‌కు నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ పీసీసీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ భౌతికయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. శ్రద్ధాంజలి ఘటించిన తర్వాత డీఎస్ కుమారులు సంజయ్, అరవింద్‌తో మాట్లాడి సీఎం ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీకి శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఆయన వెంట ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, మాజీ మంత్రి మండల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ (75) కన్నుమూశారు. కొద్దికాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం గుండెపోటుతో జూబ్లీహిల్స్‌లోని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. డీఎస్ మృతిపై ప్రధాని మోదీ ట్విట్టర్‌లో సంతాపం తెలిపారు. ఆయన మరణం తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు.

# విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్ కుట్ర

**హైదరాబాద్ :** విద్యుత్ బిల్లుల వసూలును ప్రైవేటు కంపెనీలకు అప్పగించే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయాలు తీసుకోబోతున్నది. విద్యుత్ బిల్లుల వసూలును అదానీకి అప్పగిం చేందుకు కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఆది వారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు వ్యక్తులు విద్యుత్ బిల్లులు వసూలు చేసేందుకు పైలెట్ ప్రాజెక్టుగా పాతబస్తీని ఎంచుకున్నారు. కానీ, అది అక్కడికే పరిమితం కాదు, రాష్ట్రం మొత్తం విద్యుత్ బిల్లుల వసూలు ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని విమర్శించారు. విద్యు త్ సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు ఇక రాష్ట్రంలో ఉండవన్నారు. రైతుల విద్యుత్ మోటార్లకు మీటర్లు పెడతారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినా విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్ప చెప్పడాన్ని కేసీఆర్ అంగీకరించలేదన్నారు. మోదీ కనుసన్నల్లో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.



**విద్యుత్ సంస్థ ప్రజల ఆస్తి..**

మోదీ, అదానీ విధానాలను తెలంగాణలో రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సంస్థ ప్రజల ఆస్తి. దీన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్తున్నారు. ఓల్డ్ సిటీలో 45 శాతం మాత్రమే కరెంటు బిల్లులు వసూలు అవుతున్నాయి . అందుకే ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి అంటున్నారు. తెలంగా ణలో 95 నుంచి 97 శాతం వరకు కరెంటు బిల్లులు వసూలు అవుతున్నాయి. ఓల్డ్ సిటీ ప్రజలను అవమానించే విధంగా రేవంత్ రెడ్డి చర్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి బొగ్గు గనులను వేలం వేస్తుంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వేలంలో పాల్గొన్నారు. శ్రావణపల్లి బొగ్గు గనిని వేలం నుంచి ఎందుకు తీసివేయించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ వేలంలో పాల్గొనలేదని గుర్తు చేశారు. విద్యుత్ బిల్లుల వసూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తెలిపాలని డిమాండ్ చేశారు.

# కొత్త చట్టాలపై సుప్రీంకోర్టుకెళతాం

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. జులై 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త చట్టాల వల్ల బాధితులే ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వీటిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారు వినోద్. ఇదే అంశంపై ఆదివారం నాడు మీడియాతో మాట్లాడిన వినోద్ కుమార్.. క్రిమినల్ లా కు సంబంధించిన మూడు కీలక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వాటి స్థానంలో జులై 1 నుంచి దేశంలో మూడు కొత్త చట్టాలు అమల్లోకి వస్తాయని చెప్పారు. గతేడాది ఆగస్టులో ఈ మూడు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని.. స్టాండింగ్ కమిటీ సభ్యులు బిల్లులకు అనేక సూచనలు చేశారన్నారు. అయితే, మోదీ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని.. వారు తెచ్చిన బిల్లులనే ఆమోదించుకున్నారని వినోద్ ఆరోపించారు. ఈ చట్టాల వల్ల బాధితులకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ చట్టాలను జూలై 1నుంచి అమలులోకి తెస్తున్నారని చెప్పిన వినోద్ కుమార్.. ఇండియన్ పీనల్ కోడ్ ఏది నేరమో చెబుతోందన్నారు. కానీ, ఇండియన్ పీనల్ కోడ్ పేరును మార్చి భారతీయ న్యాయ సన్నిహిత అని పెట్టారన్నారు.



%జ౯ాజ%కి భారతీయ నాగరిక సంహిత అని పేరు పెట్టారని తెలిపారు. కొత్త చట్టాల పేర్లు దక్షిణ భారత రాష్ట్రాల భాషకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. హిందీ, సంస్కృత భాషను తమపై ఎందుకు రుద్దుతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని వినోద్ కుమార్ ప్రశ్నించారు. ఈ కొత్త చట్టాలను నిలుపుదల చేయాలని వినోద్ డిమాండ్ చేశారు. బ్యూరోక్రసి రూపొందించిన చట్టాలను బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారని విమర్శించారు. కొత్త చట్టంలో కంప్లైంట్ వస్తే విచారణ పేరుతో 15రోజుల వరకు %ఖీ×=% చేయకుండా కాలయాపన చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు వినోద్. అంతేకాదు.. ఈ చట్టం వల్ల బాధితుడికి అన్యాయం జరుగుతుందని.. రిమైండ్ చేసి 14రోజుల లోపు పోలీస్ కష్టడికి తీసుకునే చట్టాన్ని 90రోజులకు పెంచారన్నారు. కొత్త చట్టాల్లో అనేక లోపాలు ఉన్నాయన్నారు. ఈ కొత్త చట్టాల వల్ల పోలీస్ పవర్స్ మరింత పెరుగుతాయని.. వాటిని పోలీసులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్నారు. అందుకే.. ఈ చట్టాలపై సోమవారం నాడు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తున్నామని వినోద్ కుమార్ తెలిపారు.

**సోమ భరత్ మాట్లాడుతూ..**

అమలులో ఉన్న చట్టాల స్థానంలో కొత్తవి తేవాలి అనుకున్నప్పుడు న్యాయ వాదులతో సమగ్రంగా చర్చించాల్సిందని సోమ భరత్ అభిప్రాయపడ్డారు. కొత్త చట్టంలో నమోదు కావాలి అంటే చాల కష్టమన్నారు. బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్‌కు సర్క్యులర్ పంపి అభిప్రాయం తీసుకోవాల్సిందన్నారు. పోలీస్ చర్యలపై కోర్టు రక్షణ లేకుండా కొత్త చట్టంలో ఉందని.. కొత్త చట్టం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడబోతున్నారని చెప్పారు. అందుకే ఈ చట్టాలన ఆపాలని సోమ భరత్ డిమాండ్ చేశారు.

## ‘దానాపూర్’ రైలు ప్రయాణికులకు శుభవార్త.. అదేంటంటే..

**ఇక నుంచి మీ బెర్తులో సుఖంగా ప్రయాణించండి**

**సికింద్రాబాద్‌లో ఆర్పీఎఫ్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ ఫలితమిది**

**సికింద్రాబాద్:** దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు అంటేనే ప్రయాణికులు బెంబేలెత్తిపోయేవారు. ఇప్పటి వరకు ఈ రైలు రిజర్వేషన్ బోగీల్లో సాధారణ ప్రయాణికులు, టికెట్ తీసుకోకుండా ప్రయాణం చేసే వారే ఎక్కువగా కనిపించే వారు. రిజర్వేషన్ చేసుకున్న బెర్తులో ప్రయాణికులను బెదిరించి బీహారీలు కూర్చునేవారు. దీంతో రిజర్వేషన్ చేసుకున్నా జనరల్ బోగిలో ప్రయాణం చేసినట్లే ఉండేది. బీహారీల ఆగడాలకు ఆర్పీఎఫ్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా చెక్ పెడుతున్నారు. సికింద్రాబాద్ నుంచి బీహార్ కు వెళ్లే దానాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉదయం 9.25 గంటల సమయంలో ప్లాట్ ఫాంపైకి చేరుకుంటుంది. ఆర్పీఎఫ్ పోలీసులు ఈ రైలు ప్రతి బోగి వద్ద ఒకరు ఉంటూరిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులను బోగిలోకి ఎక్కించి సాధారణ ప్రయాణికులను జనరల్ బోగిలోకి పంపిస్తున్నారు.

# నిరుద్యోగులపై కాంగ్రెస్ పార్టీది కపట ప్రేమ


**హైదరాబాద్:** ఎన్నికల ముందు నిరుద్యోగులపై కపట ప్రేమ చూపించిన కాంగ్రెస్ పార్టీ.. గద్దెనెక్కిన తర్వాత వారి గుండెల మీద తన్నుతున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్‌నగర్‌కు పిలిపించి మరీ హామీ ఇప్పించారని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాలు నింపుతామని రాహుల్ మాట ఇచ్చారని గుర్తుచేశారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీశారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షకు ఆంధ్రప్రదేశ్‌లో 1:100 పిలుస్తున్నప్పుడు ఇక్కడ ఎందుకు సాధ్యంకాదని ప్రశ్నించారు. గ్రూప్స్ నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం గాంధీ దవాఖానలో ఆమరణదీక్ష చేస్తున్న విద్యార్థి నాయకుడు మోతీలాల్ నాయక్‌ను మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. మోతీలాల్ నాయక్ గత ఏడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే కాంగ్రెస్ సర్కారుకి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర పోతున్నదని విమర్శించారు. ఇది తన ఒక్కడి కాదని, నిరుద్యోగులందరి సమస్య అంటున్నాడని చెప్పారు. బీఆర్ఎస్ పక్షాన దీక్ష విరమించాలని మోతీలాల్‌ను కోరామని చెప్పారు. గ్రూప్–2, 3 ఉద్యోగాల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. జీవో 46



రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ఎందుకు వేయడం లేదని, ప్రైమరీ స్కూల్స్‌లో టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తామన్నారు. అసెంబ్లీని స్తంభింపచేస్తామని చెప్పారు. మోతీలాల్‌కు ఏమైనా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చి చర్చలు జరపాలన్నారు.

# కిషన్ రెడ్డి మోదీని మించి పోయాడు

**ఖమ్మం:** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్టేట్మెంట్లు చూస్తే అబద్ధాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మించిపోయారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ఎంఎండీఆర్ పేరుతో చట్టం ఏర్పాటు చేసి ఆ గనులను ప్రైవేట్ సంస్థలకు విక్రయిస్తున్నారన్నారు. బీజేపీ ఆలోచనలు ఉన్న బొగ్గు గనుల జోలికి వెళ్లమని, కొత్త బొగ్గు గనులను విక్రయించేలా ఉందని విమర్శలు చేశారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలను ఈరోజు(ఆదివారం) నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ....బీజేపీ, కేసీఆర్ రెండు ఒక్కటే, కేసీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని సెటైర్లు చేశారు. కేసీఆర్ ఇప్పుడు పోరాటం చేస్తామని చెబుతున్నారని.. పోరాటాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ పోరాటాలకు రోడ్ల మీదకు రావాలని, లేకుంటే అది తమ పోరాటం కాదని చెప్పారు. ఒరిస్సా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో బొగ్గు గనులను ప్రభుత్వానికి ఇచ్చారని గుర్తుచేశారు, కిషన్ రెడ్డి మోదీతో మాట్లాడి తెలంగాణలో ప్రైవేట్ వ్యక్తుల చేతిలో ఉన్న గనులను ప్రభుత్వానికి ఇప్పించేలా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి సందర్భంలో దూకుడుగా ఉండాలని. రేపు 5 వ తేదీన కోల్డ్ బెల్ట్‌ని బంద్ చేసి, కలెక్టరేట్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. “సీపీఐ బలంగా ఉన్న స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందింది. తమిళనాడ్ వంటి ప్రాంతాల్లో కమ్యూనిస్టుల పట్ల ప్రజల్లో ఉన్న అభిమానన్ని గుర్తించారు. 100 ఏళ్ల వయస్సు కలిగిన పార్టీ లేదు. ఈ నాటికి కమ్యూనిస్టులకు కోట్ల మంది ప్రజలు ఆదరణ చూపెడుతున్నారు. బీజేపీ 400 స్థానాలు దాటాలని చెప్పిందని, 240 స్థానాలకు పడిపోవడం వెనుక కమ్యూనిస్ట్ ల సైద్ధాంతిక పోరాటం ఉందని గమనించాలి. బీజేపీ అనుసరిస్తున్న విధానాలను జనాల్లోకి తీసుకెళ్లడం కమ్యూనిస్ట్ లతోనే సాధ్యం. బీజేపీ అయోధ్య వంటి స్థానాల్లో ఓడిపోవడం, జనరల్ స్థానంలో దళితుడు పోటీ చేసి గెలవడం కమ్యూనిస్ట్ ప్రభావితం ఉండటం కారణం” అని. తెలిపారు



**సొంతంగా ముందుకెళ్తాం...**

“కమ్యూనిస్టుల బలాన్ని విస్తృత పరచాలి అనుకుంటున్నాం. కమ్యూనిస్ట్ లతో పొత్తులు కుదిరితే సంతోషం, లేకుంటే సొంతంగా ముందుకెళ్తాం. కాంగ్రెస్ నిలబడాలని మేము కోరుకుంటాం, కాంగ్రెస్ ప్రజల సమస్యల పట్ల ఆలోచించకుంటే మేము వాటిని ప్రజల్లోకి తీకెళ్తాం. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్వభావం గురించి మనం చర్చించుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ తన సొంత బలంతో గెలుపొందలేదు, బీఆర్ఎస్ బలహీనం అయిన చోట బీజేపీ పుంజుకుంది. బీఆర్ఎస్ బలహీనం అయిన చోట ప్రజలు మమ్మల్ని కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌పై ఏర్పడిన పార్టీ. ఇక్కడ బీఆర్ఎస్ స్థానాన్ని భర్తీ చేయాలి అనుకుంటే ఆ స్థానంలో కాంగ్రెస్ లేదా కమ్యూనిస్ట్ పార్టీలకు మద్దతు చూపుతారు. అన్ని రంగాల్లో నిష్ణాతులైన కార్యకర్తలను తయారు చేయాలని చూస్తున్నాం. తెలంగాణ రాష్ట్రానికి గొప్ప సంపద బొగ్గు గనులు, దాని మీద ఎక్కువ హక్కులు మాకే ఉన్నాయి” అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

## ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టికి కేటీఆర్ శుభాకాంక్షలు



: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన చైర్మన్‌గా నియమితులవుతున్న తెలంగాణ బిడ్డ శ్రీ చల్లా శ్రీనివాసులు శెట్టికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ‘దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన చైర్మన్‌గా నియమితులవుతున్న తెలంగాణ బిడ్డ శ్రీ చల్లా శ్రీనివాసులు శెట్టి గారికి హార్థిక శుభాకాంక్షలు’ అని కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్బీఐ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పాలమూరు బిడ్డ సీఎస్ శెట్టిని చైర్మన్‌గా ఆర్థిక సేవల సంస్థల బ్యూరో సిఫారసు చేసింది. ప్రస్తుతం చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న దినేశ్ కుమార్ ఖారా ఈ ఏడాది ఆగస్టు 28న పదవీ విరమణ చేయబోతున్నారు. ఆయన స్థానంలో నూతన వ్యక్తిని నియమించడానికి పలువురు సీనియర్ ఉన్నతాధికారులను శనివారం ఇంటర్వ్యూ చేసింది. ఇంటర్వ్యూలో పాల్గొన్న వారిలో శెట్టి కూడా ఒకరు. బ్యాంకులో ఆయన పనితీరు, అనుభవం, ప్రస్తుత పరిమితులను దృష్టిలో పెట్టుకొని చల్లా శ్రీనివాసులు శెట్టిని ఎస్బీఐ చైర్మన్ పదవికి సిఫారస్ చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ‘అపాయింట్‌మెంట్ కమిటీ ఆఫ్ ది క్యాబినెట్ సమావేశమై సూచించిన వ్యక్తిపై తుది నిర్ణయం తీసుకోనున్నది. జనవరి 2020లో బ్యాంక్ ఎండీగా నియమితులైన శెట్టి.. ప్రస్తుతం ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, గ్లోబల్ మార్కెట్స్ అండ్ టెక్నాలజీ వర్టికల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను శెట్టి బేసిక్ వేతనం కింద రూ.26.3 లక్షలు, డీఏ కింద మరో రూ.9.7 లక్షలు అందుకున్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు ఫోర్స్/కమిటీలకు ఆయన సారథ్యం వహించారు. శెట్టి జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని పెద్ద పోతులపాడు గ్రామంలో ఏడో తరగతి వరకు చదువుకున్నారు. ఆపై గద్వాలలో ఉన్నత చదువులు చదివారు. రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ నుంచి బీఏ అగ్రికల్చర్‌లో పట్టా పొందారు. ఎస్బీఐలో 1988లో ప్రొబేషనరీ ఆఫీసర్ స్థాయిలో కెరియర్ ప్రారంభించిన శెట్టి.. బ్యాంకింగ్ రంగంలో మూడు దశాబ్దాలకు పైగా పనిచేశారు.

## బండ్లగూడలో ఉద్రికత్త.. రెండు వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణ




**హైదరాబాద్:** హరిత మహోత్సవం కార్యక్రమాన్ని ఈరోజు(ఆదివారం) బండ్లగూడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు వర్గాల మధ్యఘర్షణ చెలరేగింది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బండ్లగూడ జాగీర్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్ అనుచరులు రెచ్చిపోయారు. బండ్లగూడ మేయర్ లతా ప్రేమ్ గౌడ్‌తో అసభ్యంగా ప్రవర్తించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలోనే మాజీ మేయర్ అనుచరులు దురుసుగా ప్రవర్తించారు. అడ్డుకున్న కార్పొరేటర్లపై దాడి చేసి పిడుగుద్దుల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే ఎదుటే రౌడీలుగా రాజకీయ నాయకులు మారి కొట్టుకున్నారు. 1 వ వార్డు కార్పొరేటర్ చంద్రశేఖర్ చొక్కా చింపేసి కులం పేరుతో బూతులు తిడుతూ దాడి చేశారు. 5 వ వర్డు కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డితో పాటు పలువురిపై గుండాలు దాడికి పాల్పడ్డారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు బాధితులు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నమ్మడం లేదు : పెద్ది సుదర్శన్ రెడ్డి



**వరంగల్ :** సీఎం రేవంత్ రెడ్డి పనితీరుపై సొంతపార్టీ నేతలకు నమ్మకం లేదని, ఆయన విధానాలపై పలువురు అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వరంగల్ బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావే శం లో మాట్లాడాడు. సీఎం అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలతో విసుగు చెందిన సొంత ఎమ్మెల్యేలే ఆయన విధానాలను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి సీఎం కావడం మెజారిటీ ఎమ్మెల్యేలకు ఇష్టం లేదన్నారు. రోజురోజుకు రేవంత్ పార్టీలో అసమ్మతి గళం పెరుగుతుందన్నారు. అందుకు నిదర్శనమే నిన్న వరంగల్‌లో ఎదురైన సంఘటన అని గుర్తు చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబుకు మాత్రమే సీఎం ప్రాధాన్యం ఇస్తున్నారు. మిగిలిన మంత్రులపై నమ్మకం లేదా అని ప్రశ్నించారు. సీఎం తన వర్గాన్ని పెంచు కోవడం కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. పాలన గాలికి వదిలే సి పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతుండటంతో రాష్ట్రంలో క్రైం రేటు పెరిగిందన్నారు. గంటకో హత్య జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని విమర్శించారు.

## సీఎం ఎవరిపై ప్రేమ చూపిస్తున్నారో అర్థమౌతోంది: వినయ్ భాస్కర్



**హనుమకొండ:** బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించడం సంతోషకరమని, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సీఎం మొక్కుబడిగా పరిశీలించారని, కొన్ని నిమిషాలు మాత్రమే అక్కడ ఉన్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన హనుమకొండలో మీడియాతో మాట్లాడుతూ.. నిన్న (శనివారం) సీఎం సామాన్యుల గోడు వినకుండా వెళ్లిపోయారని, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి దగ్గర సీఎం మాట్లాడకుండా... ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.. ముఖ్యమంత్రి ఎవరిపై ప్రేమ చూపిస్తున్నారో అర్థమౌతోందన్నారు. ఎంజీఎం ముందు నుంచే సీఎం వెళ్లినా.. దాన్ని పరిశీలించలేదని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన పనులకే తాము చేసినట్టు ఫోటోలకు ఫోజులిస్తున్నారని, స్థానిక ప్రజా ప్రతినిధులు ఒక్కరూపాయి కూడా కొత్తగా నిధులు తేలేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతీకార చర్యలకు దిగుతోందని, మాపై అక్రమ కేసులు పెడుతున్నారని వినయ్ భాస్కర్ విమర్శించారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com